వుదయం

దుబాయ్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

విదేశీ గడ్డపై తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవం

నిర్మల్ జిల్లా 21 అక్టోబర్ (వుదయం ప్రతినిధి):

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు దుబాయ్‌లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణకు చెందిన ప్రవాస భారతీయులు కుటుంబ సమేతంగా వేడుకల్లో పాల్గొని పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి గౌరమ్మకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచులు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ చేరి, చప్పట్లు కొడుతూ సంప్రదాయ బతుకమ్మ పాటలు ఆలపించారు. జానపద గీతాలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకల ప్రాంగణం సందడిగా మారింది. చిన్నారులు, యువతీయువకులు సైతం ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ సంస్కృతి పట్ల తమ తెలంగాణకు వేల కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ, తమ పండుగలను సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ద్వారా ప్రవాస తెలంగాణ ప్రజలు మాతృభూమిపై తమకున్న మమకారాన్ని చాటుకున్నారు. భావితరాలకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని పరిచయం చేయడంలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పలువురు పేర్కొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు, ప్రకృతిని ఆరాధించే సంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ సంబరాలు అందరిలో ఆనందోత్సాహాలను నింపాయి. తెలంగాణ సంస్కృతి వైభవాన్ని విదేశీ గడ్డపై చాటిచెప్పిన ఈ వేడుకలు ఆహ్లాదకర వాతావరణంలో ముగిశాయి.

ఘనంగా దుర్గా భవాని ఊరేగింపు అమ్మవారి నిమజ్జనం

ఖానాపురం, అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి):

మండలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా భవాని విగ్రహం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ అర్చక స్వామి పర్వతపు శివప్రసాద్ శాస్త్రి గత ఆధ్వర్యంలో మహిళలు అంగరంగ వైభవంగా డిజిఏ పాటలతో కోలాటాల సందడితో గ్రామంలో వైభవంగా దుర్గాభవాని ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు ఇంటింటికీ మంగళ హారతులతో దుర్గామాతకు దీపారాధన చేస్తూ కొబ్బరికాయలు కొడుతూ అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం బుధరావుపేట గ్రామంలోని చెరువు వద్ద తొమ్మిది రోజులు అంగరంగ వైభవంగా ఉదయం సాయంత్రం పూజలు నిర్వహించి బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దుర్గామాత విగ్రహాన్ని కదిలించి మండల కేంద్రంలోని దుర్గ భవాని కమిటీ, శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ కమిటీ గ్రామస్తుల ఆలయ అర్చక స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ కమిటీ బాధ్యతలు దుర్గామాత కమిటీ బాధ్యులు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గా మాత నిమజ్జనం

దండేపల్లి: అక్టోబర్ 21 (వుదయం విలేకరి)

దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు బుధవారంతో ముగిసాయి మండలంలోని చింతపల్లిలో నెలకొల్పిన దుర్గామాత నిమజ్జనం సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై బాణాసంచా కాల్చుకుంటూ, డప్పు వాయిద్యాలు,భక్తి పాటలు,నృత్యాల మధ్య వీధుల గుండా ఘనంగా ఊరేగింపుగా తీసుకెళ్లారు భక్తులు "దుర్గా మాత కీ జై" అంటూ నినాదాలు చేశారు అమ్మవారు మళ్లీ వచ్చే ఏడాది వరకు వెళుతున్నారనే భావోద్వేగంతో భక్తులు కంటతడి పెట్టుకుంటూ, "మళ్లీ రావమ్మా దుర్గమ్మా" అంటూ భక్తితో గూడెం గోదావరి నదిలో నిమజ్జనం చేశారు ఇంటి ముందుకు వచ్చిన అమ్మవారిని గ్రామస్థులు దర్శించుకొని మొక్కలు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో భవాని మాలాధారణ స్వాములు, యువకులు,మహిళలు పాల్గొన్నారు ఘనంగా నిర్వహించారు శోభాయాత్రగా అమ్మవారు తన పుట్టింటికి భూలోకానికి వచ్చి భక్తుల పూజలందుకుని,తిరిగి కైలాసానికి శివుని దగ్గరికి పయనమవుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం.ఈ

పురి లో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

అమరుల ఆశయాలను నెరవేర్చాలి

సీఐ రాంనరసింహా రెడ్డి

ధర్మపురి అక్టోబర్ 21 (వుద యం ప్రతినిధి):

విధినిర్వహణలో అమరులైన పోలీసు లత్యాగాలని గుర్తెరిగి వారి ఆశయా లను నెరవేర్చాలని వారి కుటుంబాలకు అండగా ఉండాలని ధర్మపురి సీఐ రాం నరసింహా రెడ్డి అన్నా రు.బుధవారం పట్టణంలో పోలీ స్ అమరవీరుల దినో త్సవాన్ని పురస్కరించుకుని ధర్మపురి పోలీస్ సర్కిల్ పరిధి ఆధ్వర్యం లో ధర్మపురి సీఐ రాం నరసింహా రెడ్డి,ఎస్సై లు సధాకర్,రవీందర్,హెడ్ కానిస్టేబు ల్,ఏఎస్ఐ,కానిస్టే బుల్స్,మహిళా కాని స్టేబుల్, హోమ్ గార్డ్స్,అమరవీరుల స్తూపం వద్ద పోలీస్ అమరులకి నివాళులర్పిం చి,2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విధినిర్వహణలో వీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగం చేసిన అమరులైన కోమ ల్ రెడ్డి,శ్రీనివాస్,ప్రకాష్,రాజయ్య, శ్రీని వాస్ కొండపల్లి.సీతారామయ్య,మహమ్మద్ ఇబ్రహీం ఖాన్,ప్రమోద్ లను స్మరించుకోవాలని అన్నా రు .1959వ సంవత్సరంలో పం జాబ్ బోర్డర్ వద్ద 25 మంది జ వాన్లు విధినిర్వహణలో అమరులయ్యారని వారిని స్మరించుకున్నారు.సమాజంలో పోలీసుల పాత్ర అత్యుత్త మమైనది అని దేశానికి ఆర్మీ రక్షణగా ఉంటే సమాజంలో జరుగుతున్న అ న్యాయాలను అక్రమాలకు ఎదు రొడ్డి ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన రిటైర్డ్ ఏఎస్సై రాజేశుని శ్రీనివాస్

జగిత్యాల, అక్టోబర్ 21 (వుఉదయండ బ్యూరో)

జగిత్యాలలో మానవత్వాన్ని చాటే సంఘటన చోటుచేసుకుంది. శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమంలో ఉంటున్న ఒక అనాథ వ్యక్తి మృతి చెందగా, ఆశ్రమ అధ్యక్షుడు, రిటైర్డ్ ఏఎస్సై రాజేశుని శ్రీనివాస్ అతనికి అంత్యక్రియలు నిర్వహించి పెద్ద మనసు చాటుకున్నారు.

అసలు విషయం ఏంటంటే...

గత తొమ్మిది నెలల క్రితం శ్రీనివాస్ అనే వ్యక్తి మతిస్థిమితం లేక రోడ్లపై తిరుగుతుండగా కొందరు గమనించి, రాజేశుని గుట్ట,జగిత్యాలలోని శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమంలో చేర్పించారు. అప్పటి నుండి ఆశ్రమంలోనే ఉంటున్నాడు.

బుధవారం ఉదయం లేచి ఆరోగ్యం బాగా లేదని, చలిగా ఉందని చెప్పి టీ తాగి బెడ్ షీట్ కప్పుకొని పడుకున్నాడు. ఆశ్రమ మేనేజర్ మోటూరి నాగలింగం డాక్టర్‌ను తీసుకువచ్చి చూపించగా, అతను అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న ఆశ్రమ నిర్వాహకులు వెంటనే వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేసి, చింతకుంట వద్ద గల శ్మశానంలో హిందూ సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్వయంగా రాజేశుని శ్రీనివాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ ప్రధాన కార్యదర్శి రంగు రాజయ్య, కోశాధికారి కప్పల చంద్రమౌళి, మేనేజర్ మోటూరి నాగలింగం, ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు పాల్గొన్నారు. పేగు బంధం లేకపోయినా, కేవలం పేరు బంధంతో అనాథ శవానికి అన్నీ తానై నిలిచిన రాజేశుని శ్రీనివాస్ సేవలను ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు కొనియాడారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంకా ఎవరైనా అనాథ వృద్ధులు ఉంటే తమ ఆశ్రమంలో చేర్చుకుంటామని, అలాగే ప్రజలు తమ జన్మదినం, వివాహ వార్షికోత్సవం, పెద్దల జయంతి, వర్ధంతి రోజులను ఆశ్రమంలో వృద్ధుల సమక్షంలో జరుపుకొని వారికి భోజన సదుపాయం కల్పించవచ్చని తెలిపారు.

వేల్పూర్‌లో ఘనంగా దసరా ఉత్సవాలు

స్వగ్రామంలో కుటుంబ సమేతంగా వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్,అక్టోబర్ 20 (వుదయం):

నిజామాబాద్ జిల్లా వేల్పూర్‌లో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కుటుంబ సమేతంగా దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన జమ్మి పూజలో పాల్గొని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.అనంతరం గ్రామ ప్రజలను ఆప్యాయంగా ఆలింగనం చేసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిని కలిసిన భీంగల్‌కు చెందిన మైనారిటీ సోదరులు ఆయనకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ పండుగల సంస్కృతి గంగా జమునా తెహజీబ్‌కు ప్రతీక అని పేర్కొన్నారు. తెలంగాణలో కులమతాలకు అతీతంగా అన్ని పండుగలను ప్రజలు కలిసిమెలిసి జరుపుకోవడం మన సంస్కృతిలోని గొప్పదనమని అన్నారు. పరస్పర ప్రేమాభిమానాలు, సోదరభావం, ఐక్యత తెలంగాణ సమాజానికి ప్రత్యేక గుర్తింపునిస్తాయని తెలిపారు.

అలాయ్ బలాయ్‌తో ఆత్మీయ పలకరింపులు

దసరా పండుగ తరువాతి రోజు వేల్పూర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన అలాయ్ బలాయ్ కార్యక్రమం సందడిగా సాగింది. ఈ కార్యక్రమానికి జిల్లా, బాల్కొండ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వందలాది మంది నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఆత్మీయులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి వారందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి భోజనం చేస్తూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.

స్వగ్రామంలో కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తల మధ్య ఆప్యాయతలు, అనురాగాల నడుమ దసరా వేడుకలు ఘనంగా జరిగాయి.గ్రామంలో పండుగను మీ మధ్య జరుపుకోవడం ఎప్పుడు సంతోషంగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు.

పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

సంస్మరణ దినోత్సవంలో కలెక్టర్, సీ.పీ

అమరుల కుటుంబాలకు అండగా నిలుస్తాం

కారుణ్య నియామకాల ప్రక్రియ వేగవంతానికి కృషి

విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు

నిజామాబాద్, అక్టోబర్ 21 :

శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహరహం శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అన్నారు. విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ,అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబాల త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని గుర్తు చేశారు. పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో కలిసి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణ విధుల్లో పోలీసులు అనునిత్యం నిమగ్నం అయి ఉంటారని అన్నారు. ఈ క్రమంలో ఎదురయ్యే అనేక సవాళ్లను తమ ప్రాణాలను పణంగా పెట్టి ధైర్యంగా ఎదుర్కొంటారని అన్నారు. ఈ నేపథ్యంలోనే గత సంవత్సరం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అసాంఘిక శక్తుల చేతిలో ప్రమోద్ కుమార్ అనే సీసీఎస్ కానిస్టేబుల్ వీర మరణం పొందారని ఆవేదన వ్యక్తం చేశారు. ముంబైలో తీవ్రవాదులు దాడి చేసిన సమయంలో వారిని ఎదుర్కొనేందుకు కానిస్టేబుల్ తుకారాం చూపిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పోలీసులు కేవలం శాంతి భద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా తప్పిపోయిన చిన్నారుల ఆచూకీ కనుగొని వారిని తల్లిదండ్రుల చెంతకు చేర్చడం, మహిళకు భద్రత కల్పించడం, అన్ని వర్గాల వారికి భరోసాగా నిలవడం వంటి విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. పోలీసు అమరుల కుటుంబాలకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఇందులో భాగంగానే కారుణ్య నియామకాల ప్రక్రియను వేగవంతం చేస్తామని అన్నారు.

పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మాట్లాడుతూ, ఈ ఏడాది దేశవ్యాప్తంగా 154 మంది పోలీసులు అమరులయ్యారని అన్నారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో 1986 నుండి ఇప్పటివరకు 21 మంది పోలీసులు అసాంఘిక శక్తులతో పోరాడుతూ అసువులు బాశారని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా తమ కర్తవ్య నిర్వహణలో ఎల్లవేళలా పోలీసులు ముందంజలో నిలుస్తున్నారని అన్నారు. అమరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లవేళలా చేదోడువాదోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. ఇప్పటికే 11 మందికి ఇంటి స్థలాలు కేటాయించడం జరిగిందని, మిగతా పది కుటుంబాలకు వారు కోరిన మేరకు కామారెడ్డి, మాక్లూర్, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో స్థలాలు కేటాయించేలా రెవెన్యూ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. అమరులైన పోలీసుల ప్రతి కుటుంబానికి స్థలం లభించే వరకు పట్టుదలతో పర్యవేక్షిస్తామని అన్నారు. అమరుల కుటుంబాలు తమ సాధకబాధకాలు తెలియజేసేందుకు వరుసలో వేచి ఉండాల్సిన అవసరం లేకుండా కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక అధికారిని నియమిస్తామని తెలిపారు. అంతేకాకుండా స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు అమరుల కుటుంబాలను స్వయంగా కలిసి వారి అవసరాలను గుర్తిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో విధి నిర్వహణలో అమరులైన పోలీసుల కుటుంబీకులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ శుభం నగ్రాలే, ఏ.సి.పి (ఎ.ఆర్) కృష్ణ, నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ , సిసిఎస్ , ట్రాఫిక్, సి.టి.సి ఏసీపీలు , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ , సీఐలు, ఎస్.ఐలు , పోలీసు సిబ్బంది , అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం వారి సేవలు స్ఫూర్తిదాయకం

కలెక్టర్ చిత్రా మిశ్రా, సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ అక్టోబర్ 20 (వుదయం ప్రతినిధి):

ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, ఐఏఎస్, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ పేర్కొన్నారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లోని అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అడిషనల్ డీసీపీ వెంకటరమణ విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల నామావళిని చదివి వినిపించి గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. జిల్లా యంత్రాంగానికి పోలీస్ శాఖ వెన్నెముక వంటిదని, శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు, వారి పిల్లల విద్యాభివృద్ధి, సంక్షేమానికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, దేశ సమగ్రత, అంతర్గత భద్రత, ప్రజల రక్షణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అమరవీరుల త్యాగాలు ప్రతి పోలీస్ అధికారి, సిబ్బందికి స్ఫూర్తిదాయకమని, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు అంకితభావంతో సేవలందించడమే వారికి అందించే నిజమైన నివాళి అని అన్నారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం,పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం పోలీసు అమరవీరుల కుటుంబాల సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వం వారికి అందాల్సిన నష్టపరిహారాలను పూర్తి స్థాయిలో అందేలా చూస్తామన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 21 నుంచి 31 వరకు కమిషనరేట్ పరిధిలో రక్తదాన శిబిరాలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, వ్యాసరచన, లఘు చిత్రాల పోటీలు, విద్యార్థులు, యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ వెంకటరమణ,ఏసీపీలు, పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొని పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించారు.

దసరా వేళ విషాదం జగ్గని చెరువులో పడి లస్కర్ మృతి

నాగిరెడ్డిపేట, అక్టోబర్ 20 (వుదయం):

దసరా పండుగ వేళ నాగిరెడ్డిపేట మండలకేంద్రంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పోతుల సిద్ధిరాములు (35) ప్రమాదవశాత్తు జగ్గని చెరువులో మునిగి మృతి చెందాడు. నీటిపారుదల శాఖలో లస్కర్‌గా విధులు నిర్వహిస్తున్న సిద్ధిరాములు మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.పోలీసుల కథనం ప్రకారం.. అక్టోబర్ 20న మధ్యాహ్నం 12 గంటల సమయంలో సిద్ధిరాములు చెరువులో స్నానం చేసేందుకు వెళ్తున్నట్లు తన తల్లి పోతుల లక్ష్మికి చెప్పి గ్రామ శివారులోని జగ్గని చెరువుకు వెళ్లాడు. మధ్యాహ్నం 1:15గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన వెంకవ్వ చెరువులో స్నానానికి వెళ్లిన సిద్ధిరాములు తిరిగి బయటకు రాలేదని కుటుంబ సభ్యులకు సమాచారం అందించింది. దీంతో అప్రమత్తమైన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. సుమారు ఐదు గంటల పాటు గాలింపు కొనసాగగా,సాయంత్రం 6గంటల సమయంలో సిద్ధిరాములు మృతదేహం లభించింది. సిద్ధిరాములుకు ఈత రాకపోవడంతో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. మృతుడి భార్య వినోద ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎస్సై భార్గవ్ గౌడ్ ఘటనపై దర్యాప్తు చేపట్టారు. మృతుడికి భార్య వినోదతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు.

కి. శే.కర్ర సోమిరెడ్డి చిత్రపటానికి నివాళులు

జమాల్ పురం సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్

పర్వతగిరి , అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి):

పర్వతగిరి మండలం జమాల్ పురం సోమారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నారాయణ రెడ్డి తండ్రి కర్ర సోమిరెడ్డి తొమ్మిదవ రోజు ఖర్మ కార్యక్రమం ఎర్రబెల్లి గూడెంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి జమాల్ పురం గ్రామ సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్ హాజరై, సోమిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.సోమిరెడ్డి గ్రామంలో మంచి పేరు ప్రఖ్యాతులు గల వ్యక్తిగా, అందరితో సన్నిహితంగా ఉండేవారని సర్పంచ్ ఈ సందర్భంగా కొనియాడారు.

ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిరుమలాపురంలో ఘనంగా దుర్గా భవాని ఊరేగింపు

చిట్యాల, అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి):

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని తిరుమలాపురం గ్రామంలో శ్రీ మహాశక్తి ఉత్సవ కమిటీ తోపాటు శ్రీ దుర్గా భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీ దుర్గా భవాని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఘనంగా గ్రామంలో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దుర్గా భవాని దేవతల ఊరేగింపు కార్యక్రమంలో గ్రామ మహిళలు భక్తి పాటలతో కోలాటాలు, నృత్యాలు చేస్తూ ఆహ్లాదకరంగా గ్రామ ప్రజలను ఉత్సాహపరుస్తూ ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలోని వాడవాడలా తిరుగుతూ ఊరేగింపు చేయగా, గ్రామ మహిళలు ఇంటింటికీ మంగళ హారతులతో దేవతలకు దీపారాధన చేస్తూ, కొబ్బరికాయలు కొడుతూ దేవతల ఆశీర్వాదం తీసుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఊరేగింపు కార్యక్రమంలో గ్రామ మహిళలకు దేవతల పసుపు, కుంకుమ, బొట్టు, ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు జోగు భానుచందర్, చిలుకల రవి, కంచు తిరుపతి, కంచర్ల రాకేష్, బలుగు నీలేష్, శ్రీకాంత్, గొడుగు శ్రీనివాస్, కోరే సురేష్, కంచు బిక్షపతి, కన్నెవేన అశోక్, మోటం రాజు, గ్రామ మహిళలు చిలుకల భద్రమ్మ, గొడుగు రేణుక, కోలాటాల మహిళల నృత్య బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించిన రావణాసుర వధ.

ఖానాపురం, అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి):

విజయదశమి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని రావణసుర వధ కార్యక్రమాన్ని దాతల సహాయంతో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సర్పంచ్ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, యువకులతో కలిసి రావణాసుర వధ కార్యక్రమంను నిర్వహిస్తుండగా భక్తులు ఆసక్తిగా కార్యక్రమాన్నితిలకించి సంతోషం వ్యక్తం చేసి సర్పంచికి, దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో రావణసుర వధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణం లో జరుపుకునే విధంగా స్థానిక ఎస్ఐ జి రామ్మోహన్ ముందస్తుగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

సర్పంచులు ఉప సర్పంచ్లు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం.. జగిత్యాల జిల్లా కలెక్టర్ & ఎస్పీ

జగిత్యాల అక్టోబర్ 21, (వుదయం బ్యూరో)

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవము సందర్భంగా బుధవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు భద్రత కల్పించడం, సమాజంలో శాంతి భద్రతలను కాపాడటం, విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలవడంలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లు ఎదురైనా, కుటుంబాలకు దూరంగా ఉంటూ నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమయ్యే పోలీసు అధికారులు, సిబ్బంది సేవలు అభినందనీయమని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, దేశ రక్షణ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధులు నిర్వహిస్తూ ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. విధి నిర్వహణలో ధైర్యం, క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధతతో పనిచేయడం ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది కర్తవ్యమని తెలిపారు. పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలని ఎస్పీ సూచించారు. అనంతరం పోలీసు కుటుంబ సభ్యులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది అమర వీర పోలీస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనివి..జిల్లా ఎస్పీ నితికా పంత్

ఆసిఫాబాద్ వుదయం ప్రతినిధి)

పోలీస్ అమరవీరుల త్యాగాలు సమాజానికి ఎల్లప్పుడూస్ఫూర్తిదాయకమని,వారి సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ నితికా పంత్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్క్వార్టర్స్లో నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ పాల్గొన్నారు. పోలీస్ గౌరవ వందనం తీసుకొని, అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సాయుధ పోలీసులు" శోక్ శ్రస్త్" నిర్వహించి, మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బందిఅమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన 154 మంది పోలీస్ అమరవీరుల పేర్లను డీఎస్పీ అశోక్ చదివి వినిపించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నితికా పంత్ మాట్లాడుతూ, పోలీసు విధి కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, ప్రజల పట్ల బాధ్యత, దేశం పట్ల నిబద్ధతో కూడిన పవిత్రమైన కర్తవ్యమని అన్నారు. 1959 అక్టోబర్ 21న లడఖ్లోని హాట్స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా సైనికుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పది మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది వీరమరణానికి గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశ రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలుస్ఫూర్తిదాయకమని, వారి సేవలను సమాజం ఎప్పటికీ మరువదని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలోని కాగజ్నగర్, ఆసిఫాబాద్ ప్రాంతాల్లో 1985 సంవత్సరం నుంచి ఇప్పటివరకు 14 మంది పోలీసులు సమాజం కోసం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. అమరవీరుల సేవలను మరోసారి స్మరించుకోవడంతో పాటు, వారి త్యాగాలను ఎల్లప్పుడూ గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పోలీసు సిబ్బంది పండుగలు, సెలవులకు అతీతంగా విధులు నిర్వహిస్తూ, కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమిస్తారని తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని పేర్కొన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ,పోలీస్ శాఖకు, రాష్ట్ర ప్రభుత్వానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ సూచించారు. అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఎస్పీ హామీ ఇచ్చారు.అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అక్టోబర్ 22 నుంచి పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ పోటీలు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 22 నుంచి జిల్లాలో ఫొటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్, వీడియోగ్రఫీ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ తెలిపారు. అలాగే విద్యార్థులకు & పోలీస్ అధికారులకు& సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యువత, విద్యార్థులు, ఫొటోగ్రఫీ, వీడియో రంగంపై ఆసక్తి ఉన్నవారు ఈ పోటీల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు బి.అశోక్, వాహిదుద్దిన్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు,ఆర్ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరుల త్యాగాలు చిరస్మరణీయం — వారి సేవలు స్ఫూర్తిదాయకం: కలెక్టర్ చిత్రా మిశ్రా, సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ అక్టోబర్ 20 (వుదయం ప్రతినిధి):

ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, ఐఏఎస్, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్లోని అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అడిషనల్ డీసీపీ వెంకటరమణ విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల నామావళిని చదివి వినిపించి గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణ త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. జిల్లా యంత్రాంగానికి పోలీస్ శాఖ వెన్నెముక వంటిదని, శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు, వారి పిల్లల విద్యాభివృద్ధి, సంక్షేమానికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, దేశ సమగ్రత, అంతర్గత భద్రత, ప్రజల రక్షణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అమరవీరుల త్యాగాలు ప్రతి పోలీస్ అధికారి, సిబ్బందికి స్ఫూర్తిదాయకమని, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు అంకితభావంతో సేవలందించడమే వారికి అందించే నిజమైన నివాళి అని అన్నారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని పేర్కొన్నారు, ప్రభుత్వం వారికి అందాల్సిన నష్టపరిహారాలను పూర్తి స్థాయిలో అందేలా చూస్తామన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 21 నుంచి 31 వరకు కమిషనరేట్ పరిధిలో రక్తదాన శిబిరాలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, వ్యాసరచన, లఘు చిత్రాల పోటీలు, విద్యార్థులు, యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొని పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించారు.

44వ సారి రక్తదానం చేసిన లక్కబత్తిని రవికుమార్

కామారెడ్డి, అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి):

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఎల్లంపేట గ్రామానికి చెందిన చిన్న రాజయ్య (45) క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండడంతో వైద్యులు అత్యవసరంగా ఏ పాజిటివ్ తెల్ల రక్తకణాలు అవసరమని తెలియజేయడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలును సంప్రదించడంతో ఆయన వెంటనే స్పందించి రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న దోమకొండ మండల కేంద్రానికి చెందిన లక్కబత్తిని రవికుమార్ కు తెలియజేయడంతో వెంటనే స్పందించి 44వ సారి తెల్ల రక్తకణాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ, దసరా పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ వారి కుటుంబాలతో ఆనందంగా సంతోషంగా గడుపుతారు కానీ నిస్వార్థపరులైన రక్తదాతలు ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడానికి పండుగను సైతం పక్కనపెట్టి తెల్ల రక్తకణాలను అందజేయడం అనేది లక్కబత్తిని రవికుమార్ మానవత్వానికి నిదర్శనంగా కనబడుతుందన్నారు. ఎవరికి ఏమైతే మనకేంటి మనం బాగున్నాం కదా మనకు ఇతరులతో ఏమి సంబంధం అనుకునే నేటి సమాజంలో ఎలాంటి సంబంధం లేకపోయినా రక్త బంధంతో ప్రాణాలు కాపాడుతున్న రక్తదాతలు నిస్వార్థ సేవకులని వారి సేవలను గుర్తించాల్సిన అవసరం సమాజానికి ఎంతైనా ఉందన్నారు. రక్తదాత రవికి అభినందనలు తెలియజేయడం జరిగింది.

పోలీస్ హెడ్క్వార్టర్స్లో సంప్రదాయబద్ధంగా ఆయుధ పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ

ఆయుధ భాండాగారం, పోలీసు వాహనాలకు ప్రత్యేక పూజలు

జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ

కామారెడ్డి, అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి):

కామారెడ్డి జిల్లాలో మంగళవారం విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్లో సంప్రదాయబద్ధంగా ఆయుధ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయుధ భాండాగారంలోని ఆయుధాలకు, పోలీసు వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పోలీసు శాఖలో ఆయుధాలు, వాహనాల ప్రాధాన్యతను గుర్తు చేసుకున్నారు. పోలీసు శాఖ సంప్రదాయాలను పాటిస్తూ విజయదశమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజల కు, పోలీసు అధికారులు, సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల రక్షణకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. పోలీసు విధుల నిర్వహణలో ఆయుధాలు, వాహనాలు కీలక పాత్ర పోషిస్తాయని, వాటి సంరక్షణ, నిర్వహణలో సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.పండుగ వేళ ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో విజయదశమి వేడుకలను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నర్సింహారెడ్డి, కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్, ఎల్లారెడ్డి డీఎస్పీ ఎస్. శ్రీనివాసరావు, బాన్సువాడ డీఎస్పీ పి. విట్టల్ రెడ్డి, ఇతర పోలీసు అధికారులు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సబ్ఇన్స్పెక్టర్లు, మోటార్ ట్రాన్స్పోర్ట్ విభాగం సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార సముదాయాల్లో పార్కింగ్ తప్పనిసరి

రోడ్లపై పశువులు వదిలితే యజమానులకు జరిమానా

ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం.. వీడీసీల ఇసుక వేలం సహించేది లేదు

భూభారతి', 'ప్రజావాణి' దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి షర్మిల

నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి) 21 అక్టోబర్ 2026

పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. వ్యాపార సముదాయాలకు తప్పనిసరిగా పార్కింగ్ సదుపాయం ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్లో ఎస్పీ జానకి షర్మిలతో కలిసి వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణాల్లో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్లపై ఆక్రమణలు, పశువుల సంచారం, ఇసుక అక్రమ రవాణా తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. పార్కింగ్ సదుపాయం లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తూ ట్రాఫిక్కు అంతరాయం కలిగించే వ్యాపార సముదాయాలను గుర్తించి నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధాన రహదారులపై పశువులను వదిలే యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పశువుల కారణంగా ప్రమాదాలు, ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే యజమానులకు జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే పశువులను స్వాధీనం చేసుకోవాలని స్పష్టం చేశారు. జాతీయ రహదారులు, మున్సిపల్ పరిధిలోని ప్రధాన రహదారులపై ఉన్న ఆక్రమణలను గుర్తించి తొలగించాలని అధికారులను ఆదేశించారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను 'బ్లాక్ స్పాట్లు'గా గుర్తించి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు అవసరమైన హెచ్చరిక బోర్డులు, ఇతర భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. జాతీయ రహదారుల వెంట నిబంధనలకు విరుద్ధంగా, ప్రమాదకరంగా భారీ వాహనాలను నిలిపే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వశాఖల నిర్మాణ పనులకు కూడా నిబంధనలకు అనుగుణంగానే ఇసుకనువినియోగించాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా విలేజ్ డెవలప్మెంట్ కమిటీలు (వీడీసీ) ఇసుక వేలం నిర్వహిస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వీడీసీలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుతాం: ఎస్పీ

జిల్లాను మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. పట్టణాల్లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వివిధ కేసుల్లో బాధితులకు అందాల్సిన నష్టపరిహారాన్ని త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం కింద నమోదైన కేసుల దర్యాప్తును వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. వ్యవసాయ, ఎక్సైజ్ శాఖల సమన్వయంతో గంజాయి సాగు, విక్రయాలను అరికడుతున్నామని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని ఎస్పీ తెలిపారు. అనంతరం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే ప్రత్యేక పోస్టర్ను అధికారులు ఆవిష్కరించారు.అనంతరం రెవెన్యూ అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 'భూభారతి', 'సీఎం ప్రజావాణి'లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు, ఏఎస్పీలు సాయి కిరణ్, ఉపేంద్రా రెడ్డి, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ సంబంధిత శాఖల అధికారులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

రామగుండంలో ఈఎస్ఐ ఆసుపత్రి ఎక్కడ?

పనులు ఎప్పుడు ప్రారంభం?

కలెక్టర్ను వివరణ కోరిన ఎంపీ వంశీకృష్ణ!



పెద్దపల్లి, అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి)

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులు, వారి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతిపాదించిన ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటులో పురోగతిపై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ను వివరణ కోరారు. ఆసుపత్రి నిర్మాణానికి భూమి గుర్తింపు, కేటాయింపు, పరిపాలనా అనుమతులు, నిధుల మంజూరు, నిర్మాణ పనుల ప్రస్తుత స్థితిపై సమగ్ర వివరాలు అందించాలని కోరారు.ఆసుపత్రి కోసం భూమి గుర్తించారా? సర్వే నంబర్, విస్తీర్ణం, స్థలం వివరాలేమిటి? భూమిని అధికారికంగా ఈఎస్ఐకి బదిలీ చేశారా? జిల్లా యంత్రాంగం నుంచి ప్రతిపాదనలు ఎప్పుడు పంపించారు? పరిపాలనా లేదా ఆర్థిక అనుమతులు మంజూరయ్యాయా? ఇంకా ఏ అనుమతులు పెండింగ్లో ఉన్నాయి? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని ఎంపీ కోరారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని కార్మికులకు సకాలంలో మెరుగైన వైద్యం అందించడంలో ఈఎస్ఐ ఆసుపత్రి కీలక పాత్ర పోషిస్తుందని ఎంపీ వంశీకృష్ణ పేర్కొన్నారు. ప్రాజెక్టు ఏ దశలో నిలిచిపోయిందో గుర్తించి, పెండింగ్ సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలను వెల్లడించాలని సూచించారు.కార్మికుల ఆరోగ్య భద్రతకు కీలకమైన ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటులో జాప్యానికి కారణాలేమిటో స్పష్టం చేయాలి.. నిర్మాణ పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయో వెల్లడించాలి అని కోరుతూ, ఏడు రోజుల్లో సమగ్ర కార్యాచరణ నివేదిక అందించాలని ఎంపీ గడ్డం వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ను కోరారు.

వేల్పూర్లో ఘనంగా దసరా ఉత్సవాలు

స్వగ్రామంలో కుటుంబ సమేతంగా వేడుకల్లో పాల్గొన్న

మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్, వుదయం:

నిజామాబాద్ జిల్లా వేల్పూర్లో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కుటుంబ సమేతంగా దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన జమ్మి పూజలో పాల్గొని, ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం గ్రామ ప్రజలను ఆప్యాయంగా ఆలింగనం చేసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.పండుగ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిని కలిసిన భీంగల్కు చెందిన మైనా రిటీ సోదరులు ఆయనకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ పండుగల సంస్కృతి గంగా జమునా తెహజీబ్కు ప్రతీక అని పేర్కొన్నారు. తెలంగాణలో కులమతాలకు అతీతంగా అన్ని పండుగలను ప్రజలు కలిసిమెలిసి జరుపుకోవడం మన సంస్కృతిలోని గొప్పదనమని అన్నారు. పరస్పర ప్రేమాభిమానాలు, సోదరభావం, ఐక్యత తెలం గాణ సమాజానికి ప్రత్యేక గుర్తింపునిస్తాయని తెలిపారు. అలాయ్ బలాయ్తో ఆత్మీయ పలకరింపులుదసరా పండుగ తరువాతి రోజు వేల్పూర్లోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన అలాయ్ బలాయ్ కార్యక్రమం సందడిగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి వారందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి భోజనం చేస్తూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.స్వగ్రామంలో కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తల మధ్య ఆప్యాయతలు, అనురాగాల నడుమ దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలోపండుగను మీ మధ్య జరుపుకోవడం ఎప్పుడు సంతోషంగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు.

ధర్మపురి లో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

అమరుల ఆశయాలను నెరవేర్చాలి సీఐ రాంనరసింహా రెడ్డి

ధర్మపురి అక్టోబర్ 21(వుద యం ప్రతినిధి):

విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలని గుర్తెరిగి వారి ఆశయా లను నెరవేర్చాలని వారి కుటుంబాలకు అండగా ఉండాలని ధర్మపురి సీఐ రాం నరసింహా రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో పోలీ స్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మపురి పోలీస్ సర్కిల్ పరిధి ఆధ్వర్యంలో ధర్మపురి సీఐ రాం నరసింహా రెడ్డి, ఎస్సైలు సధాకర్, రవీందర్,హెడ్ కానిస్టేబుల్,ఏఎస్ఐ, కానిస్టే బుల్స్, మహిళా కానిస్టేబుల్, హోమ్ గార్డ్స్, అమర వీరుల స్తూపం వద్ద పోలీస్ అమరులకి నివాళులర్పించి, 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విధినిర్వహణలో వీరోచితంగా పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరులైకోమల్ రెడ్డి,శ్రీనివాస్, ప్రకాష్, రాజయ్య,శ్రీని వాస్ కొండపల్లి.సీతారామయ్య,మ హమ్మద్ ఇబ్రహీం ఖాన్, ప్రమోద్లను స్మరించుకోవాలని అన్నారు.1959వ సంవత్సరంలో పం జాబ్ బోర్డర్ వద్ద 25 మంది జవాన్లు విధినిర్వహణలో అమరులయ్యారని వారిని స్మరించుకున్నారు. సమాజంలో పోలీసు ల పాత్ర అత్యుత్త మమైనది అని దేశానికి ఆర్మీ రక్షణగా ఉంటే సమాజంలో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలకు ఎదు రొడ్డి ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు.

ధర్మపురిలో ఘనంగా శమీ పూజ

ఆనవాయితీగా ఆయుధ పూజ

గాలిలో కాల్పులు జరిపిన పోలీసులు

హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్



ధర్మపురి, అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి):

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురిలో దసరా పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ యోగ ఉగ్ర నరసింహస్వామి, వెంకటేశ్వర స్వామి వార్లకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళ ప్రత్యేకంగా ముస్తాబు చేసిన స్వామి వార్లను వేలాది మంది భక్తుల కోలాహలం నడుమ ఆలయం నుంచి చింతామణి చెరువు మీదుగా శమీ వృక్షం వద్దకు ఘనంగా ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ వేడుకకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా విచ్చేసిస్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఈఓ సంకటాల శ్రీని వాస్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివా సాచార్యులు, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, చిలకమక్కు రమణయ్య, నరసింహామూర్తి, వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ,పాలెపు ప్రవీణ్ శర్మ, నంబి అరుణ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. దర్ గాలిలోకి తుపాకీతో కాల్పులు జరిపి ఆనవాయితీని కొనసాగించారు. పూజా కార్యక్రమాలు ముగిసిన తర్వాత భక్తులు జమ్మి ఆకులను ఒకరికొకరు ఇచ్చుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మ

మూడేళ్లలో కాంగ్రెస్ పని అయిపోయింది...

- ప్రజలంతా బీఆర్ఎస్ వైపు చూస్తున్నారు....
- ప్రజా సమస్యలపై పోరాటమే బీఆర్ఎస్ లక్ష్యం....
- దొంతి గ్రామంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ కి ఆహ్వానించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి....
- కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి.

వుదయం న్యూస్ శివ్వంపేట, అక్టోబర్ 21 ....

మూడేళ్ల కాంగ్రెస్ పాలన అట్టర్ ఫ్లాప్ అయిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం శివ్వంపేట మండలం దొంతి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీతాలక్మారెడ్డి సమక్షంలో దాదాపు 50 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దపు హామీలతో ప్రజలను నిలువునా మోసం చేసిందని, ప్రజలందరు గ్రహించారని మళ్లీ బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై నిత్యం బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని, ప్రతీ కార్యకర్తను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని అన్నారు. ప్రతీ బీఆర్ఎస్ కార్యకర్త ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, బీఆర్ఎస్ నాయకులు సుకుమార్, పార్టీలో చేరిన వారు చుక్క సుధాకర్, చుక్క మల్లేశ్, చుక్క నర్సింలు, గుండు ఈశ్వర్, జంగం స్వామి, గోత్రాల రాజు, గుణగారి వెంకటేశ్, విభూతి గోపాల్, సముద్రాల సాయి, పిట్ల నరేష్, తాటి మల్లేశ్, తదితరులు ఉన్నారు.

శంకర్ పల్లి వద్ద ఫార్చ్యూనర్ కార్ బీభత్సం

- గొర్రెల కాపరిని పరామర్శించిన చేవెళ్ల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటేష్
- బాధితుడికి రూ.4 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ - పోలీసులకు వినతి... మండల కురుమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటేష్

శంకర్ పల్లి, అక్టోబర్ 20 (వుదయం):

శంకర్ పల్లి హైదరాబాద్ రోడ్డులో జరిగిన ఫార్చ్యూనర్ ప్రమాద ఘటన మండలంలో తీవ్ర విషాదాన్ని నింపింది. TS 07 JK 5558 నంబర్ గల టయోటా ఫార్చ్యూనర్ కారు 120130 కి.మీ వేగంతో దూసుకొచ్చి రోడ్డు పక్కన మేస్తున్న గొర్రెల మందను ఢీకొట్టడంతో 30 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో 40 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. ఈ ఘటనలో గొర్రెల కాపరికి సుమారు రూ.4 లక్షల నష్టం వాటిల్లింది.ఈ విషాద ఘటన తెలుసుకున్న చేవెళ్ల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ప్రముఖ , సామాజిక కార్యకర్త శ్రీ బండమీది వెంకటేష్ వెంటనే ప్రమాద స్థలానికి చేరుకుని, బాధిత గొర్రెల కాపరిని పరామర్శించి ధైర్యం చెప్పారు. మృతి చెందిన గొర్రెలను పరిశీలించి, గాయపడిన గొర్రెల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కన్నీరుమున్నీరవుతున్న గొర్రెల కాపరి కుటుంబాన్ని ఓదార్చారు.ఈ సందర్భంగా బండమీది వెంకటేష్ మాట్లాడుతూ, "ఇది కేవలం ప్రమాదం కాదు, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల జరిగిన హత్య లాంటిది. పేద గొర్రెల కాపరి అప్పులు చేసి, కష్టపడి పెంచుకున్న గొర్రెలన్నీ కళ్ల ముందే చనిపోవడం చాలా బాధాకరం. ఒక గొర్రె అంటే ఆ కుటుంబానికి ఒక బిడ్డ లాంటిది. వారి జీవనాధారం ఒక్కసారిగా కూలిపోయింది" అని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపరిహారం డిమాండ్:బాధిత గొర్రెల కాపరికి తక్షణమే రూ.4 లక్షల నష్ట పరిహారం అందించాలని బండమీది వెంకటేష్ డిమాండ్ చేశారు. ప్రమాదానికి కారణమైన ఫార్చ్యూనర్ కారు యజమాని నుండే పూర్తి నష్టపరిహారం ఇప్పించాలని, అతనిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శంకర్ పల్లి పోలీసులను కోరారు. అలాగే ప్రభుత్వం తరఫున కూడా బాధితుడికి ఆర్థిక సహాయం అందించాలని, గాయపడిన గొర్రెలకు ఉచిత పశువైద్య సేవలు అందించాలని కోరారు."పేదలకు అండగా ఉండాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా హైవేపై వేగ నియంత్రణ చర్యలు, స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని" ఆయన అన్నారు.ఈ ఘటనపై శంకర్ పల్లి పోలీసులు కేసు నమోదు చేసి, ఫార్చ్యూనర్ కారును స్వాధీనం చేసుకున్నారు. బాధితుడికి న్యాయం జరిగేలా చూస్తామని, నిందితుడి నుండి నష్టపరిహారం ఇప్పిస్తామని పోలీసులు బండమీది వెంకటేష్‌కు హామీ ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు, గొర్రెల కాపరులు పెద్ద సంఖ్యలో పాల్గొని, బాధితుడికి అండగా నిలిచారు. బీసీ నేత బండమీది వెంకటేష్ చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు. గొర్రెల కాపరుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోరాడుతానని వెంకటేష్ ఈ సందర్భంగా తెలిపారు

యాదవ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు దసరా శుభాకాంక్షలు

బిజినపల్లి, అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి):

బిజినపల్లి మండల కేంద్రంలో యాదవుల ఇంటి ఆడబిడ్డగా కొలిచే శ్రీ చౌడేశ్వరి మాత ఆలయ అభివృద్ధికి సహకరించినందుకు బిజినపల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ సోదరులు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కుచ్చుకుళ్ల రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ కుచ్చుకుళ్ల దామోదర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారికి దసరా శుభాకాంక్షలు తెలిపి, ఆలయ అభివృద్ధికి అందించిన సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ చౌడేశ్వరి మాత ఆశీస్సులతో బిజినపల్లి మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, అమ్మవారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయాన్ని తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మిద్దె రాములు, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గంగన మోని తిరుపతయ్య, డిప్యూటీ సర్పంచ్ గడ్డమీది మహేష్ తో పాటు యాదవ సంఘం నాయకులు, యాదవ సోదరులు పాల్గొన్నారు.

బిజెపి కి మైనార్టీల మద్దతు మరింత కూడగట్టాలి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్

- నారాయణపేట టౌన్

అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి)

రాష్ట్రంలో బిజెపికి మైనార్టీల మద్దతు మరింత కూడగట్టాలని బిజెపిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పండు రెడ్డి మైనార్టీ నాయ కులకు పిలుపు నిచ్చారు.బుధవారం జిల్లా మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జావిద్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు జమీర్ పాషా సన్మానించారు. ఈ సందర్భంగా రతంగ్ పాండు రెడ్డి మాట్లాడుతు ప్రధాని నరేంద్రమోడీ సంక్షేమ పథ కాల వల్ల మైనార్టీలకు అన్ని సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయ నిఅన్నారు.దాంతో దినదినానికి మైనా ర్టీలు బిజెపి కి దగ్గర అవుతున్నారని అన్నారు.దాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లాలో మరింత పట్టు సాధించాలనిసూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనా ర్టీ మోర్చా ఉపాధ్యక్షుడు మహబూబ్ అలీ, మాజీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ నబీ పాల్గొన్నారు.
తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లిలో తెలంగాణ రాష్ట్ర బేడ బుడగ జంగాల

దసరా శుభాకాంక్షల అలయ్ బలయ్ కార్యక్రమం

- బేడ బుడగ జంగాల ఐక్యతకు అలయ్ బలయ్ వేదిక
- శంకర్‌పల్లిలో ఘనంగా దసరా శుభాకాంక్షల వేడుకలు
- రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన బేడ బుడగ జంగాల నాయకులు

శంకర్‌పల్లి, అక్టోబర్ 21 (వుదయం)

తెలంగాణ రాష్ట్ర బేడ బుడగ జంగాల ఐక్యత, ఆత్మీయత, సోదరభావాన్ని చాటిచెప్పే లక్ష్యంతో శంకర్‌పల్లిలో బుధవారం దసరా శుభాకాంక్షల అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దసరా పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం బేడ బుడగ జంగాల సామాజిక వర్గంలో ఐక్యతను మరింత బలోపేతం చేసేలా సాగింది. ఈ సందర్భంగా ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆత్మీయంగా పలకరించుకున్నారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని నలుమూలల నుంచి బేడ బుడగ జంగాల రాష్ట్రస్థాయి నాయకులు, సామాజిక వర్గ పెద్దలు, వివిధ ప్రాంతాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. అందరూ ఒకే వేదికపై కలుసుకుని పండుగ శుభాకాంక్షలు పంచుకోవడం, పరస్పర ఆత్మీయతను చాటుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పండుగలు కేవలం సంప్రదాయాలకు మాత్రమే పరిమితం కాకుండా సమాజంలోని ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడానికి, పరస్పర సహకారాన్ని బలోపేతం చేయడానికి దోహదపడతాయని ఈ అలయ్ బలయ్ కార్యక్రమం చాటిచెప్పింది.బేడ బుడగ జంగాల సామాజిక వర్గానికి చెందిన ప్రజలందరూ ఐక్యంగా ముందుకు సాగాలని, తమ సంప్రదాయాలు, సంస్కృతి, సామాజిక విలువలను భావితరాలకు అందించాలని ఈ సందర్భంగా

ప్రాంతాలకు చెందిన నాయకులు, సామాజిక వర్గ సభ్యులు ఒకచోట చేరి తమ అభిప్రాయాలను పంచుకోవడానికి, పరస్పర సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి మంచి వేదికగా నిలిచింది. దసరా పండుగ నేపథ్యంలో నిర్వహించిన ఈ ఆత్మీయ సమ్మేళనం బేడ బుడగ జంగాల సామాజిక వర్గంలో ఐక్యత, సోదరభావం, పరస్పర గౌరవం వంటి విలువలను ప్రతిబింబించింది.ఈ కార్యక్రమాన్ని గద్దం రవీందర్, ఉబ్బి రాములు, కడమంచి మల్లేష్, కడమంచి ఎలేష్, తురపాటి నరసింహులు, అల్లం రాములు, పస్తం లక్ష్మయ్య, రామకృష్ణ, కడమంచి విజయ్, గద్దం సాయిలు, కడమంచి సురేష్, నాగుల ఆంజనేయులు, సదుల విట్టల్, నూనె నరసింహ, కళ్లెం యాదయ్య, వానరాసి కృష్ణమూర్తి తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, ప్రతినిధులు హాజరుకావడంతో శంకర్‌పల్లిలో జరిగిన ఈ దసరా అలయ్ బలయ్ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది. బేడ బుడగ జంగాల సామాజిక వర్గ ఐక్యతకు, సంప్రదాయాల పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు మరింత దోహదపడతాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

అమర వీరులకు ఘన నివాళి

పాపన్నపేటపోలీస్‌స్టేషన్‌లోఘనం-గాఅమరవీరులదినోత్సవం నివాళులు అర్పించి గత స్మృతులు గుర్తుచేసిన ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ (వుదయం ప్రతినిధి) పాపన్నపేట అక్టోబర్ :21

విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను స్మరించుకుంటూ పాపన్నపేట పోలీస్‌స్టేషన్‌లో అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమర వీరుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా విధి నిర్వహణలో అసువులు బాసిన ప్రసాద్, రఘునందన్, నర్సింలు, అంబెద్ హుస్సేన్, రాంచందర్‌ల చిత్రపటాలకు అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విధి నిర్వహణకే తమ ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.
ప్రజల భద్రతే ధ్యేయంగా విధులు నిర్వర్తిస్తూ ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలు చిరస్మరణీయమని, వారి త్యాగాలు పోలీసు శాఖకు ఎల్లప్పుడూస్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అమర వీరుల త్యాగాలనుస్మరించుకుంటూవారికిఘనంగాఅశ్రునివాళులర్పించారు.ఈ కార్యక్రమం ఏ ఎస్ ఐ తుక్కయ్య, దేవిదాస్, జమేధర్ అంజయ్య, మల్లేశం,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

విహారిక కాలనీలో కోతుల బెడద!

- జనావాసాల మధ్యలోకి కోతులు.. బెంబేలెత్తుతున్న స్థానికులు!
- ఇళ్ల మధ్యలో స్వైరవిహారం !
- ప్రజలకు తప్పని ఇబ్బందులు..

అధికారులు స్పందించాలంటున్న కాలనీ వాసులు

మేడిపల్లి వుదయం ప్రతినిధి అక్టోబర్ 21.

బోడుప్పల్ సర్కిల్
పీర్జాదిగూడలోని విహారిక కాలనీలో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతున్నట్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జనావాసాల మధ్యలోకి, ఇళ్ల పరిసరాల్లోకి కోతులు చొరబడుతూ... ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. దీంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది.

ఇళ్ల మధ్యలోకి కోతులు.. ప్రజలకు ఇక్కట్లు!

కాలనీలోని ఇళ్ల పరిసరాల్లోకి కోతులు వస్తుండటంతో స్థానికులు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. కోతుల సంచారంతో ఇంటి పరిసరాల్లో స్వేచ్ఛగా తిరగాలన్నా, నిత్యావసర పనులు చేసుకోవాలన్నా



ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రత్యక్షంగా కోతులు వారిపై దాడి చేసి గాయపరుస్తున్నాయి,జనావాసాల మధ్యలో కోతులు సంచరిస్తుండటంతో వాటి వల్ల ఎప్పుడు ఎలాంటి ఇబ్బంది ఎదురవుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యకు సత్వర పరిష్కారం చూపాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన ఫలితం శూన్యం

కోతుల సమస్య గురించి పలుమార్లు జిహెచ్ఎంసి అధికారులకు తమ గోడు విన్నవించుకున్న అధికారులు మాత్రం నిమ్మక నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా అధికారులువిహారిక కాలనీలో పెరుగుతున్న కోతుల బెదదను సంబంధిత అధికారులు గుర్తించి తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని సంబంధిత మున్సిపల్ అధికారులు, అటవీ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.కోతుల సమస్యను నిర్లక్ష్యం చేయకుండా, ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ తగిన పరిష్కారం చూపాలని స్థానికులు ఆశిస్తున్నారు.

ప్రజల ప్రశ్న ఒక్కటే!

విహారిక కాలనీలో కోతుల బెదద నుంచి ప్రజలకు ఎప్పుడు విముక్తి లభిస్తుంది? సంబంధిత అధికారులు ఎప్పుడు స్పందిస్తారు?

గట్టు పంచాయతీలో బకాయిల బాంబు!

కమిషనర్ నోటీసులిచ్చినా చలనం ఏదీ?

- 9 షాపులు.. లక్షలాది రూపాయల అద్దె బకాయిలు!
- ఫిర్యాదు చేసి నెల దాటినా విచారణపై ఉలుకూ పలుకూ లేదు!
- పంచాయతీ ఆదాయంపై అధికారుల నిర్లక్ష్యమెందుకు?

గట్టు అక్టోబర్ 21 (వుదయం బ్యూరో)

జోగులాంబ గద్వాల జిల్లా గట్టుగ్రామపంచాయతీకి రావాల్సిన ఆదాయాన్ని రాబట్టడంలో అధికారుల చిత్తశుద్ధి ఏమిటి? లక్షలాది రూపాయల అద్దె బకాయిలు పేరుకుపోతున్నా పట్టించుకునేది ఎవరు? ఉన్నతాధికారులకు ఫిర్యాదు వెళ్లి, నోటీసులు జారీ అయినా తదుపరి చర్యలపై స్పష్టత ఎందుకు లేదు? జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ షాపుల అద్దె బకాయిల వ్యవహారం ఇప్పుడు ఇలాంటి అనేక ప్రశ్నలనే లేవనెత్తుతోంది.
గ్రామపంచాయతీకి చెందిన తొమ్మిది షాపులకు ఒక్కో షాపుపై సుమారు రూ. 5 లక్షల నుంచి రూ. 8-9 లక్షల వరకు అద్దె బకాయిలు ఉన్నట్లు సమాచారం. ఈ లెక్కలు నిజమైతే పంచాయతీకి రావాల్సిన మొత్తం ఆదాయం భారీ స్థాయిలో నిలిచిపోయినట్లే. అయితే ఇంత పెద్ద మొత్తంలో బకాయిలు పేరుకుపోవడానికి కారణాలేమిటి? వాటి వసూళ్లకు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అన్నది అధికారులే వెల్లడించాలి. తెలిసినా తెలియనట్లు వ్యవహరిస్తున్నారా? స్థానికంగానే ఉంటూ నిత్యం విధులు నిర్వహించే పంచాయతీ కార్యదర్శి, ఎంపీఓ, ఎంపీడీవోలకు గ్రామపంచాయతీకి చెందిన తొమ్మిది షాపుల బకాయిల వ్యవహారం తెలియకపోవడం విడ్డూరంగా ఉంది. ప్రతిరోజూ మండల కేంద్రంలోనే ఆఫీసులు నడుపుతూ, విధులు నిర్వహిస్తున్న ఈ ముగ్గురు అధికారులకు ఈ అద్దె బకాయిల విషయం తెలియదా? లేక తెలిసినా తెలియనట్లు వ్యవహరిస్తున్నారా? అనే అనుమానాలు

ప్రజల్లోతీవ్రమవుతున్నాయి.
ఫిర్యాదు వెళ్లింది.. నోటీసులు వచ్చాయి.. మరి చర్య లెక్కడ? ఈ వ్యవహారంపై గట్టు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఏకంగా రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కమిషనర్ జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ), గ్రామపంచాయతీ కార్యదర్శికి నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. నోటీసులు జారీ చేసి దాదాపు నెల రోజులు గడుస్తున్నా విచారణ పురోగతిపై స్పష్టమైన సమాచారం లేకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఫిర్యాదు అందినప్పుడు స్పందించిన ఉన్నతాధికారులు.. తదుపరి విచారణను ఎందుకు వేగవంతం చేయడం లేదు? నోటీసులకు సమాధానాలు వచ్చాయా? షాపుల వారీగా బకాయిలను నిర్ధారించారా? అద్దె వసూళ్లకు గడువు నిర్ణయించారా? ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంది. ప్రజాధనం బకాయిగా ఉంటే పట్టించుకునేదెవరు?
గ్రామపంచాయతీ ఆస్తుల ద్వారా సమకూరే అద్దె ఆదాయం ప్రజా అవసరాలకు, అభివృద్ధి పనులకు వినియోగించాల్సిన నిధి. అటువంటి ఆదాయం లక్షల రూపాయల్లో పెండింగ్‌లో ఉంటే దాని ప్రభావం పంచాయతీ ఆర్థిక పరిస్థితిపై పడే అవకాశం ఉంది. బకాయిలు ఏ కాలానికి సంబంధించినవి? ఇంతకాలం వసూళ్లు ఎందుకు జరగలేదు? బాధ్యులెవరు? అనే అంశాలపై రికార్డుల ఆధారంగా సమగ్ర విచారణ జరగాలి. రాజకీయ పలుకుబడికి అధికారులు తలొగ్గుతున్నారా?
ఈ వ్యవహారంలో రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులు ఉండటంతోనే విచారణలో జాప్యం జరుగుతోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఆరోపణలకు అధికారిక నిర్ధారణ లేదు. అయినప్పటికీ, విచారణలో జాప్యానికి కారణాలేమిటో అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. రాజకీయ పలుకుబడితో సంబంధం లేకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నారనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించాలి. కమిషనర్ జారీ చేసిన నోటీసులకు విలువ లేదా? ఉన్నతాధికారి ఆదేశాల అనంతరం కూడా విచారణ పురోగతిపై స్పష్టత లేకపోవడం పాలనా వ్యవస్థ పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. డీపీఓ, గ్రామపంచాయతీ కార్యదర్శి ఈ వ్యవహారంలో తీసుకున్న చర్యలను తక్షణమే వెల్లడించాలి. విచారణ పూర్తయిందా? ఇంకా పెండింగ్‌లో ఉందా? ఆలస్యానికి కారణమేమిటి? బకాయిల వసూళ్లకు ఎలాంటి చర్యలు చేపట్ట నున్నారు? అన్నది ప్రజలకు తెలియజే యాలి. బకాయిలు వసూలు చేస్తారా? బాధ్యులపై చర్యలుంటాయా? గట్టు గ్రామపంచాయతీ షాపుల అద్దె బకాయిలపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవ మొత్తాన్ని నిర్ధారించి, నిబంధనల ప్రకారం వసూళ్లు చేపట్టాలి. విచారణలో ఎవరైనా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినట్లు తేలితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. పంచాయతీకి రావాల్సిన ఆదాయం విషయంలో జాప్యానికి తావులేకుండా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉంది.
ఇప్పటికైనా ఉన్నతాధికారులు మేల్కొంటారా? గట్టు పంచాయతీ బకాయిల వ్యవహారానికి ఎప్పుడు తెరపడుతుంది? ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులదే!

బ్రాహ్మణులు సంఘటితం కావాలి

రాష్ట్ర నాయకులు వారణాసి రాంప్రసాద్

నారాయణపేట అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి)

బ్రాహ్మణ ఆర్గనైజేషన్ ఫర్ సోషల్ సర్వీస్ రాష్ట్రనేత , ఉమ్మడి పాలమూరు జిల్లా మాజీ డి సి ఎం ఎస్ వైస్ చైర్మన్ వారాణసి రాంప్రసాద్ ,బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు కొల్హార్ భీంసేన్ రావ్ బ్రాహ్మణులంతా సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రములోని ఉత్తరాది మఠం పరిమళాపురం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠాలలో బ్రాహ్మణ ఆత్మీయుల సమ్మేళనాన్ని ఉద్దేశించి వారు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈనెల 25న జడ్చర్ల లోని శ్రీ వాసవి కల్యాణ మండపంలో జరిగే ఉమ్మడి పాలమూరు జిల్లా బ్రాహ్మణ శంఖారావానికి జిల్లా వ్యాప్తంగా బ్రాహ్మణులు

అధిక సంఖ్యలో తరలి వచ్చి తమ ఐక్యతను చాటాలన్నారు. బ్రాహ్మణుల సమస్యల సాధన కోసం సంఘటితంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.బ్రాహ్మణులంతా శంఖారావానికి తరలివచ్చి తమ ఐక్యతను చాటాలన్నారు .
ఈ కార్యక్రమంలో ఉత్తరాది మఠం మేనేజర్ హరీష్ ఆచార్య, రాఘవేంద్ర స్వామి మఠం అర్చకులు కొల్హార్ నరసింహ చారి, లక్ష్మీశోభన భజన మండలి అధ్యక్ష ,కార్యదర్శిలైన యాద్గీర్ మంగళ విజయాచారి , భళ్కారి విద్య ,బ్రాహ్మణ సంఘం నేతలు గోపీనాథ్ రావు , రఘునాథరావు రవీంద్ర చారి , కొప్రేశా చారి , అనంతరావు, శేషగిరిరావు, మూర్తి ,నారాయణరావు, అనిల్ దేశాయ్ ,దీపక్, అనిరుద్ధాచారి ,నరహరి, రాఘవేంద్ర తదితరులున్నారు.స్వామీజీ చేతీల మీదుగా కరపత్రాలు ఆవిష్కరణ...
నారాయణపేట ఉత్తరాది మఠంలో ఉడిపి స్వామీజీ గోవింద తీర్థులు ఈనెల 25న జడ్చర్లలో జరిగే బ్రాహ్మణ శంఖారావం కరపత్రాలను విడుదల చేశారు.
ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ విష్ణు సహస్ర నామ పారాయణం ప్రతి ఇంట్లో కొనసాగి ఆధ్యాత్మిక దైవచింతన పెంపొందాలన్నారు .ధర్మాన్ని అనుసరిస్తూ బ్రాహ్మణులంతా ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు.

చెరువులో పడి బాలుడు హర్షవర్ధన్ మృతి

నారాయణపేట అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి)

నారాయణపేట జిల్లా కొత్త పల్లి గ్రామానికి చెందిన తొమ్మిదేళ్ల బాలుడు హర్షవర్ధన్ బుధవారం కాలకృత్యాల కోసం గ్రామంలోని చెరువు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి నీటిలో పడి మృతి చెందాడు. బాలుడు గ్రామంలోని పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు. తండ్రి మున్నూరు చెన్నయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



జనసంద్రమైన జిల్లా కేంద్రం జమ్మిగడ్డ వీధులు

సంతోషిమాత దేవాలయం ఆధ్వర్యంలో శమీ పూజలో పాల్గొన్న మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి దంపతులు

సూర్యాపేట, అక్టోబర్21 (వుదయం ప్రతినిధి):

చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దసరా సంబరాలు శనివారం సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అంబరాన్నంటాయి. పండుగకు సొంత ఊళ్లకు తరలి రావడంతో గ్రామాలన్నీ కళకళలాడాయి. ఆయుధ పూజలు, నూతన వాహన పూజలు, చిన్నారుల పటాకుల మోతలు, పిండి వంటల ఘుమఘుమలు, బంధువుల కోలాహలంతో దసరా శోభ ఉట్టిపడింది. సాయంత్రం వేళ ప్రజలు కొత్త బట్టలు ధరించి వివిధ ఆలయాలను దర్శించుకుని జమ్మి వృక్షానికి పూజలు చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

జమ్మిగడ్డలో శమీ పూజలో ప్రముఖుల సందడి:

జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో మున్సిపాలిటీ సహకారంతో శ్రీ సంతోషిమాత దేవాలయం ఆధ్వర్యంలో గత 32 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న శమీ పూజకు భక్తులు బారులు తీరారు. ఈ ప్రత్యేక శమీ పూజలో మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, సునీత దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. వారితో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాధి దంపతులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వెంకట రెడ్డి, మాజీ రాష్ట్ర తెలంగాణ పర్యాటక డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆకర్షణగా కైలాస శంకరులు:

గత 32 సంవత్సరాలుగా సంతోషిమాత దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కైలాస శంకరుల స్టేజి అలంకరణ భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 20 వేల మందికి పైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. రాంకో సిమెంట్ కంపెనీ డీలర్ తల్లాడ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉచిత ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, కౌన్సిలర్లు, సంతోషిమాత దేవాలయం గౌరవ అధ్యక్షులు నూక వెంకటేశ గుప్తా, అధ్యక్షులు బ్రహ్మండ్ల పల్లి మురళీధర్, ప్రధాన కార్యదర్శి పబ్బ ప్రకాశ రావు, కన్వీనర్ నరేంద్రుని విద్యాసాగర్ రావు తదితరులు పాల్గొన్నారు.

పాతర్లపాడులో గులాబీ దళపతి పర్యటన.. కార్యకర్తల్లో నూతనోత్తేజం

చింతకాని, అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి):

చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీలో నూతన ఉత్సాహం నెలకొంది. ఖమ్మం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్, మధిర నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు గ్రామంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ముందుగా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామినేని అప్పారావు. ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకోవడంతో వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

అనంతరం గ్రామంలో జరుగుతున్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశమై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కొత్త ఓట్ల నమోదు. ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల బిఆర్ఎస్ నాయకులు మంకెన రమేష్, బండి రామారావు, రత్నాకర్, కోపూరి నవీన్, బోయిన అచ్చయ్య, దారెల్లి సురేష్, ఉప సర్పంచ్ గార్లపాటి రమేష్, ఐతం సుందర్ రావు, మండిపూడి కృష్ణ ప్రసాద్, తుమ్మలపల్లి శ్రీనివాసరావు, టేకుమట్ల వెంకటేశ్వర్లు, పాలకుర్తి హనుమంతు, కొమ్ము వెంకటేశ్వర్లు, నున్న రామకోటయ్య, కొత్తపల్లి రమేష్, పంగా గోపయ్య, ఉప్పుల నారాయణ, మండిపూడి శ్రీనివాసరావు, కర్రి బాబు పాల్గొన్నారు.

నిధుల మంజూరుపై ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ భూక్య శైలజ నాగరాజు

మీట్యా తండ రోడ్డు –వసంతాపురం రహదారికి రూ.1.80 కోట్ల నిధులు మంజూరు

అనంతగిరి అక్టోబర్ 21 వుదయం

మీట్యా తండ నుంచి వసంతాపురం తండ మీదుగా నిర్మించనున్న రహదారికి రూ.1.80 కోట్ల నిధులు మంజూరు కావడంపై వసంతాపురం గ్రామ సర్పంచ్ భూక్య శైలజ నాగరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హనుమంతు వెంకటయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వారు మాట్లాడుతూ.. మీట్యా తండ నుంచి వసంతాపురం తండ మీదుగా రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు కావడం గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

ఈ రహదారి నిర్మాణంతో ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు, రైతులు,వాహనదారులకు ప్రయాణ ఇబ్బందులు తగ్గే అవకాశం ఉందన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు కీలకమని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డికి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారు పేర్కొన్నారు. రహదారి నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించి, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆకాంక్షించారు.

ఆదివాసీల దీర్ఘకాలిక భూ సమస్యలపై ఐటీడీఏకు పట్టింపు లేదా?

- పది రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా స్పందన కరువు
- సర్వే నంబర్ 83లోని ప్రభుత్వ భూమిపై విచారణ జరపాలి
- గోండ్వానా సంక్షేమ పరిషత్ ఉభయ రాష్ట్రాల కన్వీనర్ సొందే వీరయ్య

భద్రాచలం 21/10/26 వుదయం ప్రతినిధి

భద్రాచలం ఐటీడీఏ పరిధిలో ఆదివాసీలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారంపై సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గోండ్వానా సంక్షేమ పరిషత్ ఉభయ రాష్ట్రాల కన్వీనర్ సొందే వీరయ్య తీవ్రంగా విమర్శించారు. ఆదివాసీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భద్రాచలం ఐటీడీఏ ధర్నా చౌక్‌లో గత పది రోజులుగా రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ అధికారుల్లో కనీస స్పందన కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలపై సంబంధిత అధికారులకు వినతిపత్రం సమర్పించినా, తమకు ఎలాంటి సంబంధం లేదన్న ధోరణిలో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేస్తున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. భద్రాచలం ఐటీడీఏ కార్యాలయానికి ఎదురుగా ఉన్న సర్వే నంబర్ 83లోని ప్రభుత్వ భూమి విషయంలో తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలని సొందే వీరయ్య డిమాండ్ చేశారు. గతంలో ఈ భూమిని హెలిప్యాడ్ కోసం కేటాయించినట్లు పేర్కొంటూ, ప్రస్తుతం ఆ భూమి గిరిజనేతరుల కబ్జాలో ఉందని ఆరోపించారు. ఈ భూమికి సంబంధించిన వాస్తవాలను వెలికితీసి, భూమి ప్రస్తుత పరిస్థితిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం అందించినట్లు తెలిపారు. అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన స్పందన లేకపోవడం అధికారుల పనితీరుపై అనేక అనుమానాలకు తావిస్తోందని అన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ, వాటి వినియోగంపై పారదర్శకత ఉండాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. గతంలో ఏ అవసరానికి భూమిని కేటాయించారు? ప్రస్తుతం ఆ భూమి ఎవరి ఆధీనంలో ఉంది? ప్రభుత్వ భూమిపై ఆక్రమణలు జరిగాయా? జరిగితే వాటిని తొలగించేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై ఐటీడీఏ అధికారులు మౌనం వీడి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ కోసం వివిధ ఆదివాసీ సంఘాలు నిరంతరం పోరాటాలు చేస్తున్నాయని సొందే వీరయ్య తెలిపారు. అయితే ఆదివాసీలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పుడు వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత కలిగిన ప్రభుత్వ యంత్రాంగం స్పందించకపోవడం ఆందోళనకరమన్నారు. సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చినా, నిరసనలు చేపట్టినా, రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నా అధికారుల నుంచి సరైన స్పందన రాకపోవడం ఆదివాసీలను నిరాశకు గురిచేస్తోందని అన్నారు. ప్రజల సమస్యలను వినడం, వాటికి పరిష్కార మార్గాలను చూపించడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు అందేలా చూడడం అధికారుల బాధ్యత అని గుర్తుచేశారు. ముఖ్యంగా షెడ్యూల్డ్ ప్రాంతాల్లో భూమి సమస్యలు ఆదివాసీల జీవనోపాధితో ముడిపడి ఉన్నాయని, అలాంటి సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్ల బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఆదివాసీల హక్కులు, భూములు, జీవనాధారాలకు సంబంధించిన అంశాలపై అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదివాసీ సంఘాల ఆందోళనలను గౌరవించి, వారి సమస్యలపై తక్షణమే స్పందించాలని సొందే వీరయ్య డిమాండ్ చేశారు. ప్రజలు తమ హక్కుల కోసం ఆందోళన చేస్తున్నప్పుడు వారితో చర్చలు జరిపి, సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సింది పోయి పట్టించుకోనట్లు వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. ఆదివాసీల దీర్ఘకాలిక భూ సమస్యలపై స్పష్టమైన హామీ ఇవ్వడంతో పాటు, సర్వే నంబర్ 83లోని ప్రభుత్వ భూమి వ్యవహారంపై విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని కోరారు. ఆదివాసీ ఉద్యమాల పట్ల గౌరవం చూపకుండా, వారి సమస్యలపై కనీస స్పందన ఇవ్వని అధికారి భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా కొనసాగడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలతో అధికారుల తీరుపై తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆదివాసీల సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివాసీల దీర్ఘకాలిక భూ సమస్యను పరిష్కరించాలనే ప్రధాన డిమాండ్‌తో భద్రాచలం ఐటీడీఏ ధర్నా చౌక్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు పదో రోజుకు చేరుకున్నాయి. ఇన్ని రోజులుగా ఆందోళన కొనసాగుతున్నప్పటికీ అధికారుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాకపోవడంతో దీక్షలో పాల్గొంటున్న ఆదివాసీ నాయకులు తమ నిరసనను కొనసాగిస్తున్నారు. సమస్య పరిష్కారమయ్యే వరకు తమ హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఆదివాసీలకు సంబంధించిన భూముల సమస్యలపై అధికారులు నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని, వినతిపత్రంలో పేర్కొన్న అంశాలను పరిశీలించి తగిన న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ యంత్రాంగం చొరవ చూపాలని, ముఖ్యంగా ఆదివాసీలకు సంబంధించిన అంశాల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. పదో రోజు రిలే నిరాహార దీక్షలో పాయం సత్యనారాయణ, పూణెం సాయిదొర, కల్లూరు కిషోర్, కల్లూరి సమ్మయ్య, శ్యామల రాజబాబు, పూణెం నాగేశ్వరరావు, సున్నం సుబ్బయ్య, పాయం సన్యాసి, కుంజ లక్ష్మయ్య, పసుపులేటి శ్రీను, ముక్తి జనార్దన్ రావు, గట్టుపల్లి పూర్ణ తదితర ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న పేరా రజనీకాంత్ రెడ్డి!

- రాళ్లగూడెం పాఠశాలకు ఆర్వో వాటర్ ప్లాంట్ అందజేత
- సీఐ రాజువర్మ చేతుల మీదుగా ప్రారంభం.. దాతల సేవలపై ప్రశంసల జల్లు

చర్ల, అక్టోబర్ 21: (వుదయం)

ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేసిన తెలంగాణ రాష్ట్ర అదనపు అడ్వకేట్ జనరల్ పేరా రజనీకాంత్ రెడ్డి మరోసారి తన సేవా నిరతిని చాటుకున్నారు. చర్ల మండలం రాళ్లగూడెం గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో హామీ ఇచ్చిన మేరకు ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయించారు. 20.10.2026 మంగళవారం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను చర్ల సీఐ రాజువర్మ ప్రారంభించారు. విద్యార్థుల అవసరాన్ని గుర్తించి స్పందించిన రజనీకాంత్ రెడ్డిపై గ్రామస్థులు, పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

సేవాభావం చిన్ననాటి నుంచే అలవర్చుకోవాలి

ఈ సందర్భంగా సీఐ రాజువర్మ మాట్లాడుతూ.. తోటి మనుషులకు సేవ చేసే గుణం ఉన్నప్పుడే జీవితానికి సార్థకత చేకూరుతుందని అన్నారు. చిన్ననాటి నుంచే పిల్లలకు సేవాభావం, క్రమశిక్షణ, మంచి నడవడిక అలవాటు చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో మాదకద్రవ్యాల ప్రభావంతో యువత, విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, పిల్లలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. చర్ల ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

గిరిజన గ్రామాల అభివృద్ధికి సీఐ కృషి అభినందనీయం

చీమలమర్రి మురళి మాట్లాడుతూ.. చర్ల మండలంలోని గిరిజన గ్రామాల్లో విద్య, రహదారుల అభివృద్ధి కోసం సీఐ రాజువర్మ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. కనీస సదుపాయాలు లేక ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ విద్యసభ్యసిస్తున్న విద్యార్థుల పరిస్థితిని గుర్తించి, తన సిబ్బంది సహకారంతో పాఠశాల నిర్మాణానికి కృషి చేయడం ఆయన సేవా దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ఇలాంటి సహకారం ఎంతో అవసరమని అన్నారు.

విద్యార్థుల తాగునీటి సమస్యకు పరిష్కారం

ఎంపీడీవో ఈదయ్య మాట్లాడుతూ.. మిషన్ భగీరథ ద్వారా ఉదయం ఆరు నుంచి ఏడు గంటల మధ్య నీటి సరఫరా జరుగుతున్నప్పటికీ, పాఠశాలలో నీటిని నిల్వ చేసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. ఈ సమస్యను పేరా రజనీకాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి పరిష్కారానికి ముందుకొచ్చే సేవాభావం కలిగిన వ్యక్తులు చర్ల ప్రాంతంలో ఉండటం గర్వకారణమని తెలిపారు.

సొంత ఊరిపై మమకారం.. తండ్రి ఆశయాల సాధనే లక్ష్యం

సొంత గ్రామంపై మమకారంతో ప్రజల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలకు ముందుకొస్తున్న సి. వి సతీష్ చొరవను పలువురు అభినందించారు. కేవీపీ నిధుల ద్వారా అంతిమ సంస్కారాల వాహనాన్ని, రహదారులను సమకూర్చుకోవడంలో సతీష్ కృషి కీలకమైందని పేర్కొంటూ, చర్ల మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.. తన తండ్రి ఆశయాలను నెరవేర్చే వరకు విశ్రమించబోనని, చర్ల ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ, విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పడతానని పేర్కొన్నారు. ఆయన సేవా దృక్పథాన్ని పలువురు ప్రశంసించారు.

సేవా స్ఫూర్తితో ముందుకు సాగాలి

గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా, తాగునీటి సదుపాయాలు కల్పించేందుకు దాతలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి దోహదపడే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని జరగాలని గ్రామస్థులు ఆకాంక్షించారు.

దసరా వేడుకలు ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన పోలీస్ బందోబస్తు

భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్

జగిత్యాల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి)

దసరా పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు జిల్లా సుపరేండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా మెట్ పల్లి కోరుట్ల జగిత్యాల పట్టణంలో దసరా వేడుకలు నిర్వహించే ప్రాంతాలను పోలీస్ బందోబస్తు భద్రతా ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దసరా పండుగను జిల్లా ప్రజలందరూ ప్రశాంతమైన సురక్షితమైన వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకునేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు పండుగ సందర్భంగా ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలని అధికారులను ఆదేశించారు అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీస్ అధికారులు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అనుమానాస్పద వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు అలాగే పండుగ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపడం అతివేగం నిర్లక్ష్యపు డ్రైవింగ్ వంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు అత్యవసర పరిస్థితుల సమయంలో డయల్ 112 ద్వారా పోలీసులను సంప్రదించాలని సూచించారు ఈ కార్యక్రమం లో డీఎస్పీ లు పురుషోత్తం రెడ్డి రాములు ఇన్స్పెక్టర్ లు సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్ఐ పాల్గొన్నారు.

ఆశ్వీయుజ మాసం నవమి సందర్భంగా జమ్మి పూజ

జగిత్యాల అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి)



జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి ధనలక్ష్మి సహిత దేవాలయంలో విజయ దశమి సందర్భంగా జమ్మి చెట్టు పూజ నిర్వహించారు జమ్మి ఆకును దర్శిస్తే శని దోషం పోతుందని బంగారంగా పంచుకుంటే లక్ష్మి కటాక్షం కలుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న వర్కింగ్ ప్రెసిడెంట్ వొండ్రాల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్ సహా కోశాధికారి వడ్లగట్ట గోపి సహాయ కార్యదర్శి భారతాల రాజ సాగర్ కృష్ణ సదానందం అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



ప్రశాంత నిలయం (వృద్ధాశ్రమం) ప్రారంభోత్సవం

ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల
అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి)

విజయదశమి శమీ పూజతో పాటు ప్రశాంత నిలయం ప్రారంభోత్సవం వేడుకల నిర్వహణ వెలమ సంక్షేమ మండలి జగిత్యాల ఆధ్వర్యంలో విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన శమీ పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ విచ్చేశారు అనంతరం గండ్ర రాధమ్మ రాఘవేందర్ రావు ప్రశాంత నిలయం (వృద్ధాశ్రమం) ప్రారంభోత్సవం నిర్వహించడం ఎంతో ఆనందదాయకం అని వృద్ధాప్యంలో ఉన్నవారికి ఆప్యాయత ఆదరణ ఆత్మీయతతో కూడిన ప్రశాంతమైన జీవితాన్ని అందించాలనే గొప్ప సంకల్పంతో ఏర్పాటు చేసిన ఈ వృద్ధాశ్రమం వెలమ సంక్షేమ మండలి సేవా దృక్పథానికి ప్రతీకగా నిలవాలని ఆకాంక్షిద్దాం మని పండుగలు కేవలం ఆచారాలకే పరిమితం కాకుండా సమాజ సేవకు మానవతా విలువలకు పరస్పర సహకారానికి వేదికలుగా నిలవాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటి చెప్పిందన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మండలి కార్యవర్గ సభ్యులు దాతలు పెద్దలు యువత పాల్గొన్నప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని సంప్రదాయానికి గౌరవం సేవకు ప్రాధాన్యం మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం వెలమ సంక్షేమ మండలి జగిత్యాల అని వృద్ధుల ఆశీస్సులతో అందరి సహకారంతో ప్రశాంత నిలయం మరెన్నో సేవా కార్యక్రమాలకు స్ఫూర్తిగా నిలవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిద్దామన్నారు.

కత్తితో హత్యాయత్నం చేసిన ముగ్గురు నిందితులు అరెస్ట్

రిమాండ్‌కు తరలింపు

కోరుట్ల అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి)

దసరా పండుగ సందర్భంగా జరిగిన గొడవ నేపథ్యంలో ఒక వ్యక్తి పై కత్తితో దాడి చేసి గాయపరిచిన ముగ్గురు నిందితులను కోరుట్ల పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు వివరాల్లోకి వెళితే కోరుట్ల పట్టణంలోని అర్బన్ కాలనీకి చెందిన గుద్దేటి రాజేందర్ (43) తన కాలనీలో దుర్గామాత అమ్మవారి నిమజ్జన కార్యక్రమం నిర్వహించుకున్నారు ఈసందర్భంగా రాంనగర్ కాలనీకి చెందిన కిరణ్ (19) అజయ్ (19)లతో గొడవ జరిగింది తేదీ 21 10 2026 న తెల్లవారు జామున సుమారు 3 గంటలకు కిరణ్ అజయ్ లు జ్ఞానదీప్ (20) తో కలిసి అర్బన్ కాలనీలోని దుర్గామాత ఆలయం వద్దకు వచ్చి రాజేందర్ తో గొడవకు దిగారు ఈ క్రమంలో కిరణ్ అజయ్ లు రాజేందర్ ను పట్టుకోగా జ్ఞానదీప్ తన వెంట తెచ్చుకున్న కత్తితో దాడి చేయడంతో రాజేందర్ ఎడమ భుజం మెడ ఎడమ వైపు గాయాలయ్యాయి స్థానికులు నిందితులను పట్టుకోవడానికి ప్రయత్నించగా వారు కత్తితో బెదిరించి అక్కడి నుంచి పారిపోయారు బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన కోరుట్ల పోలీసులు నిందితులైన కిరణ్ అజయ్ జ్ఞానదీప్ లను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు .ఈ సమావేశం లో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే తిరుపతి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి శ్యామ్ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

తనగాల వారి నిశ్చితార్థ వేడుక పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం

దమ్మపేట అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి ,గ్రామం లో దమ్మపేట మండల ఎస్.సి సెల్ అధ్యక్షులు తనగాల తిరుపతిరావు,పద్మ దంపతుల కుమార్తే చి" శిరీష,సునీల్" ల నిశ్చితార్థం కార్యక్రమం లో నూతన జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం .ఈ కార్యక్రమం లో అశ్వరావుపేట నియోజకవర్గ యువనేత వాడే వీరస్వామి పాల్గొన్నారు.

బండ శ్రీనివాస్‌రెడ్డి మృతదేహానికి నివాళి అర్పించిన తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్గొండ, జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబరు 21

నల్గొండలోని పుల్లారెడ్డి స్వీట్‌హౌస్ అధినేత బండ శ్రీనివాస్‌రెడ్డి మృతదేహానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి బుధవారం నివాళులర్పించారు. శ్రీనివాస్‌రెడ్డి అకాల మరణవార్త తెలుసుకున్న ఆయన నల్గొండలోని మృతుడి నివాసానికి వెళ్లి పార్థివదేహంపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, బీరవెల్లి గోపాల్‌రెడ్డి, పాదూరి ఇంద్రసేనారెడ్డి, యామ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

నెర్మటలో దుర్గామాత శోభయాత్ర

సాయినాథ ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి అక్టోబర్ 21 (వుదయం విలేకరి)

సాయిబాబా పుణ్యతిథి సందర్భంగా బుధవారం మెట్పల్లి పట్టణంలోని సాయినాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు అనంతరం ఆయన మాట్లాడుతూ సాయినాథని కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ యాత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి నవీన్ భూమేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతుల విజ్ఞప్తి మేరకు కాలువలో నీటిని నిలువ చేయాలి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి)

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాకతీయ కాలువ ద్వారా వదిలిన నీటిని నియోజకవర్గంలోని రాజేశ్వర్ రావు పేట పంప్ హౌస్ వద్ద కొంత మేరకు నిలువ చేస్తే డి 29 కాలువ ద్వారా రైతులకు మరికొంత సమయం నీరు ఇవ్వవచ్చని ఈ మేరకు నీటిని నిల్వ చేయాల్సిందిగా ఎస్సారెస్పీ అధికారులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరారు రైతులు జువ్వాడి కృష్ణారావు ను కలిసి ఈ మేరకు విన్నవించగా స్థానిక రైతులతో కలిసి రాజేశ్వర్ రావు పేట పంప్ హౌస్ ప్రాంతాన్ని జువ్వాడి కృష్ణారావు పరిశీలించారు అనంతరం శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు అధికారులతో టెలిఫోన్ ద్వారా ఈ విషయాన్ని తెలియజేసి నీళ్లు నిల్వ చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు అధికారులు వెంటనే స్పందించి సాంకేతిక నిబ్బందిని కాలువ వద్దకు పంపి నిల్వ చేసేందుకు ఏర్పాటు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిడుగు తిరుపతిరెడ్డి అందే మారుతి తదితరులు పాల్గొన్నారు.

దసరా సందర్భంగా వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు

స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు విజేత దంపతులు

కోరుట్ల అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి)

దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆయన సతీమణి విజేత కుమారుడు ఆశ్విత్ తో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహా చారి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాన్ని అందజేసి వేద ఆశీర్వచనాన్ని అందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కలియుగ దైవం అయినటువంటి శ్రీ వేంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రజలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ తిరుమల పట్టణ అధ్యక్షులు ఎతిరాజం సర్వయ్య ధర్మకర్తలు నేతి శ్రీనివాస్ కటుకం దివాకర్ కోట గంగాధర్ చిట్యాల పద్మ గోడికే రాములు చిలువేరి విజయ్ కుమార్ ఆలయ ఈవో ఎం విక్రమ్ ఆలయ ప్రధానార్చకులు బీర్నంది నర్సింహా చారి భక్తులు మహిళలు పాల్గొన్నారు.

సాయి బాబా పుణ్యతిథి వేడుకలు

సాయి నాథును దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు విజేత దంపతులు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ దంపతులు

కోరుట్ల అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల పట్టణ సమీపంలోని సాయిరామ నది తీరంలో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో సాయిబాబ పుణ్యతిథి వేడుకలు బుధవారం నిర్వహించారు ఇట్టి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విజేత దంపతుల తో పాటు కోరుట్ల మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తుల సౌకర్యం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సాయి నాథుని కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆలయ ఈవో అనూష వేద పండితులు స్థానిక వెంకటేశ్వర దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు ఎతిరాజం సర్వయ్య నాయకులు పుప్పాల ప్రభాకర్ ఆడేపు మధు కిరణ్ నాయిని సురేష్ నజీర్ నవీన్ భూమేష్ పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ దసరా సమ్మేళనం

జగిత్యాల అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో దసరా సమ్మేళనం ఆలయ్ బలయ్ కార్యక్రమాలు నిర్వహించారు బుధవారం అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో బతుకమ్మ పోటీల్లోదసరా క్రీడల్లో విజేతలకు మాజీ మున్సిపల్ చైర్మన్ జీ ఆర్ దేశాయ్ రిటైర్డ్ జిల్లా అటవీ శాఖాధికారి పూసాల అశోక్ రావు చేతులమీదుగా బహుమతులు అందజేశారు అనంతరం జమ్మి ఆకులు పంచుకుంటూ హిందూ ముస్లిం క్రిస్టియన్ భాయ్ భాయ్ అంటూ ఆలయ్ బలయ్ చేసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి లో సర్వమత సమ్మేళనం భావనతో అందరం ఒక్కటే అనే సందేశం సీనియర్ సిటిజన్స్ తరపున తెలుపడానికి రాష్ట్ర అధ్యక్షులు పోతు నర్సింహా రావు సూచనలతో దసరా పండుగ సందర్భంగా ఆలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం విజయ్ అశోక్ రావు ఎండి యాకూబ్ కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చిరెడ్డి జగిత్యాల డివిజన్ అధ్యక్షులు బి రాజేశ్వర్ కార్యదర్శి రాజ్ గోపాల్ చారి ధర్మపురి నియోజకవర్గం అధ్యక్షులు కండ్ల గంగాధర్, బుగ్గారం అధ్యక్షులు దుబ్బేశం మల్యాల అధ్యక్షులు ఎండి యాకుబ్ గొల్లపల్లి అధ్యక్షులు వీరారెడ్డి జగిత్యాల పట్టణ అధ్యక్షులు మానాల కిషన్ కార్యదర్శి సింగం గంగాధర్ పుప్పాల నర్సింగారావు సింగం భాస్కర్ డేవిడ్ కరుణ జలజ విజయలక్ష్మి సింగం పద్మ జిల్లా డివిజన్ల మండలాల గ్రామాల సీనియర్ సిటిజన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో మహిళలకు ఇచ్చిన హామీలు ఎక్కడ

బీజేపీ మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు మాడిశెట్టి సుష్మిత

రామడుగు అక్టోబర్ 21 (వూదయం ప్రతినిధి)

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో మహిళలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని రామడుగు మండల బీజేపీ మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు మాడిశెట్టి సుష్మిత ఒక ప్రకటనలో ప్రశ్నించారు. మహాలక్షి పథకం కింద తెలంగాణ ఆడపడుచులకు నెలకు 2500ఇస్తాను అన్నారు సిలిండర్ గ్యాస్ సబ్సిడీ 500 ఇస్తాను అన్నారు అది దిక్కు లేదు కనీసం నిన్నటి కి నిన్న తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరలు ఇవ్వని పరిస్థితి కాంగ్రెస్ పార్టీ ది అలాగే రైతులకు 24 గంటల కరంట్ అన్నారు అది దిక్కు లేదు పరిస్థితి యువత నిరుద్యోగ భృతి 3000అన్నారు పేరుకు జెంబో మేనిపెస్టో 35 అంశాలు తో 112 పేజీలతో చెప్పుకోవడానికి కనీసం సిగ్గు లేని పరిస్థితి రానున్న 2029 ఎన్నికలలో తెలంగాణ లో కచ్చితంగా బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు జరుగుతుంది.ఈ నెల ముగింపు సమయంలో మండల కార్యాలయం ముట్టడి చేస్తామని అన్నారు.

ఎమ్మెల్యే సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేత

నేషనల్ హెల్త్ మిషన్ ఆరోగ్య విభాగంలో వర్క్ చేస్తున్న డాక్టర్లు వివిధ క్యాడర్లో పని చేస్తున్న సిబ్బంది

జగిత్యాల అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి)

నేషనల్ హెల్త్ మిషన్ ఆరోగ్య విభాగంలో వర్క్ చేస్తున్న డాక్టర్లు వివిధ క్యాడర్లో పని చేస్తున్న సిబ్బంది వేతన సవరణ సవరణ కావాలని పిఆర్సీలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత పెంచాలని కోరుతూ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషిన్ అనేది ఒకప్పుడు యూపీ ప్రభుత్వ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశ వ్యాప్తంగా ఒక ప్రభుత్వ విధానం ఉండాలని దేశ ప్రజలందరికీ వైద్యం అందాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రారంభించింది జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విషయంలో మీ వంతు సహకారం ఉండాలని కోరారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగస్తులు అందరికీ 1,2 తేదీల లోనే జీతాలు వస్తున్నాయన్నారు గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరిగింది వాస్తవం అని అన్నారు జగిత్యాల నియోజకవర్గంలోనే అత్యధికంగా పల్లె దావకానాలు తీసుకురావడం జరిగింది ఇప్పుడున్న పరిస్థితులలో ఆర్థిక ఇబ్బందులు ఎంతగా ఉన్నా మీ డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యలను పరిష్కరించే విషయంలో నా వంతు కృషి చేస్తానన్నారు

అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన రిటైర్డ్ ఏఎస్సై రాజేశుని శ్రీనివాస్

జగిత్యాల, అక్టోబర్ 21 (వుఉదయండ బ్యూరో)

జగిత్యాలలో మానవత్వాన్ని చాటే సంఘటన చోటుచేసుకుంది. శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమంలో ఉంటున్న ఒక అనాథ వ్యక్తి మృతి చెందగా, ఆశ్రమ అధ్యక్షుడు, రిటైర్డ్ ఏఎస్సై రాజేశుని శ్రీనివాస్ అతనికి అంత్యక్రియలు నిర్వహించి పెద్ద మనసు చాటుకున్నారు.

అసలు విషయం ఏంటంటే...

గత తొమ్మిది నెలల క్రితం శ్రీనివాస్ అనే వ్యక్తి మతిస్థిమితం లేక రోడ్లపై తిరుగుతుండగా కొందరు గమనించి, రాజేశుని గుట్ట, జగిత్యాలలోని శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమంలో చేర్పించారు. అప్పటి నుండి ఆశ్రమంలోనే ఉంటున్నాడు. బుధవారం ఉదయం లేచి ఆరోగ్యం బాగాలేదని, చలిగా ఉందని చెప్పి టీ తాగి బెడ్ షీట్ కప్పుకొని పడుకున్నాడు. ఆశ్రమ మేనేజర్ మోటూరి నాగలింగం డాక్టర్ ను తీసుకువచ్చి చూపించగా, అతను అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న ఆశ్రమ నిర్వాహకులు వెంటనే వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేసి, చింతకుంట వద్ద గల శ్మశానంలో హిందూ సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్వయంగా రాజేశుని శ్రీనివాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ ప్రధాన కార్యదర్శి రంగు రాజయ్య, కోశాధికారి కప్పల చంద్రమౌళి, మేనేజర్ మోటూరి నాగలింగం, ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు పాల్గొన్నారు. పేగు బంధం లేకపోయినా, కేవలం పేరు బంధంతో అనాథ శవానికి అన్నీ తానై నిలిచిన రాజేశుని శ్రీనివాస్ సేవలను ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు కొనియాడారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ – ఇంకా ఎవరైనా అనాథ వృద్ధులు ఉంటే తమ ఆశ్రమంలో చేర్చుకుంటామని, అలాగే ప్రజలు తమ జన్మదినం, వివాహ వార్షికోత్సవం, పెద్దల జయంతి, వర్ధంతి రోజులను ఆశ్రమంలో వృద్ధుల సమక్షంలో జరుపుకొని వారికి భోజన సదుపాయం కల్పించవచ్చని తెలిపారు..

జంబిపూజ రావణ దహన కార్యక్రమంలో భారీగా పాల్గొన్న చామనపల్లి గ్రామ ప్రజలు

పెద్దపల్లి, అక్టోబర్ 21 వుదయం ప్రతినిధి)

మంగళవారం రోజున చామనపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జంబిపూజ కార్యక్రమం ఏర్పాటు చేయగా,మల్లి సాయంత్రం రావణ దహనం కు కూడా ఏర్పాటు చేయగా,గ్రామంలో నలుమూల ల నుండి పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు రావడం గొప్ప విశేషం ఇంత ఐక్యతకు సహకరించిన గ్రామ ప్రజలు మరియు నాయకులు వార్డు సభ్యులు మాజీ సర్పంచ్లు యూత్ నాయకులు మహిళా సంఘం నాయకులు వివిధ రంగంలో ఉన్న నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ మీ ప్రేమాభిమానాలు ఎప్పటికి ఇలానే కొనసాగాలని ఇలాంటి విజయదశములు గౌరవ సంక్షేమ శాఖ మంత్రి గారి ఆశీస్సులతోని వచ్చే నూతన గ్రామంలో మన గ్రామ ప్రజలు అందరము జరుపుకోవాలని భగవంతున్ని కోరుకుంటూ నిన్న గ్రామ పంచాయతీకి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు, పాలకవర్గం

మద్యం మత్తులో యువకుడి ఆత్మహత్య

ముత్తారం అక్టోబర్ 21(వుదయం ప్రతినిధి):

పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పోతారం గ్రామంలో నైథం సురేష్ (23) ఉరి వేసుకొని మృతిచెందాడు. పెయింటింగ్ పని చేసే సురేష్ కొంతకాలంగా మద్యానికి బానిసై తరచూ అసాధారణంగా ప్రవర్తించేవాడని పోలీసులు తెలిపారు.ఈ నెల 19న రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చిన సురేష్ నిద్ర పోయిన కుటుంబ సభ్యులకు తెల్లవారుజామున ఉరివేసుకున్న స్థితిలో కనిపించాడు. అప్పటికే అతడు మృతిచెందినట్లు గుర్తించారు. తన కుమారుడి మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని తండ్రి ఫిర్యాదు చేయగా, ముత్తారం ఎస్సై రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కామారెడ్డిలో ఘనంగా దసరా ఉత్సవాలు

కామారెడ్డి, అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి):-

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో మంగళవారం రాత్రి షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా ఉత్సవాల్లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన లేజర్ షో, బాణసంచా ప్రదర్శన, రావణ దహన కార్యక్రమాలను ఆయన వీక్షించారు. దసరా పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు ప్రజల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దసరా ఉత్సవాలను ఆసందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

గఫూర్ శిక్షక్ ను సన్మానించిన నిర్మల్ తెరవే ప్రతినిధులు

కామారెడ్డి, అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి):-

తెరవే పర్యటనలో భాగంగా నిర్మల్ జిల్లాకు వెళ్ళిన కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ ను నిర్మల్ జిల్లా ప్రతినిధులు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సాహిత్య రచనలు చేస్తూ ఎన్నో కార్యక్రమాల ద్వారా ముందుకు వెళ్తున్న గఫూర్ శిక్షక్ సాహిత్యం చాలా అమూల్యమైనదన్నారు.

కామారెడ్డి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా గైని శ్రీనివాస్ గౌడ్ నియామకం

కామారెడ్డి, అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి):-

కామారెడ్డి జిల్లా తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవిత పంచజన్య పథకాలు గడపగడపకు చేరే విధంగా కృషి చేయాలని గైని శ్రీనివాస్ గౌడ్ కి కవిత సూచించారు. కామారెడ్డిలో మీరు చేసిన సేవలకు గాను తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవిత జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవితకు జిల్లా అధ్యక్షులు గైని శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

మహేందర్ రెడ్డిని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి అక్టోబర్ 21 (వుదయం విలేకరి)

మెట్పల్లి మండలం వేంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లూరి మహేందర్ రెడ్డి భార్య అనారోగ్యానికి గురై చికిత్స పొంది ఇటీవల గ్రామానికి రాగా బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు ఈపరామర్శలో స్థానిక సర్పంచ్ గోరుమంతల ప్రవీణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి మహమ్మద్ నజీర్ భూమేష్ నవీన్ పాల్గొన్నారు.

కొప్పుల ఈశ్వర్ పరామర్శలు

ధర్మపురి,అక్టోబర్ 21(వుద యం ప్రతినిధి):

ధర్మపురి మండలం తీగల ధర్మారానికి చెందిన బీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రం చంద్రయ్య ఇటీవల గుండెపోటు తో మృతి చెందగా ధర్మపురి పట్టణ లక్ష్మీనరసింహ కాలనీకి చెందిన మామిడి రాములు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆయా కుటుంబాల సభ్యులను వేర్వే రుగా పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చంద్ర య్య కుటుంబానికి ఆర్థిక సహా యం అందించి అండగా ఉంటా మని భరోసా నిచ్చారు.రాములు కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖమ్మంపల్లిలో వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

ముత్తారం అక్టోబర్ 21(వుదయం ప్రతినిధి):

మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో బుధవారం దుర్గామాత శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.శోభాయాత్రలో భవానీ భక్తులు భక్తి పారవశ్యంతో పాల్గొనగా,గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.అమ్మవారి శోభాయాత్రలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిని చాటుకున్నారు.భక్తుల జయజయ ధ్వానాల మధ్య శోభాయాత్ర వైభవంగా సాగింది.ఈ కార్యక్రమంలో భవానీ భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్దపల్లిలో దసరా ఉత్సవాలు

పెద్దపల్లి, అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అంగరంగ వైభవంగా దసరా ఉత్సవ & రాంలీలా వేడుకలు.. భారీగా తరలివచ్చిన ప్రజల మధ్య రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్నా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు .

చిల్లర్గి సహకార సంఘం అధ్యక్షుడిగా ధర్మా రెడ్డి గారి రాంరెడ్డి బాధ్యతల స్వీకరణ

- రేపు ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం
- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్

నిజాంసాగర్ అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి):

యని పేర్కొన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సింహా సనేశ్వరి ఉత్సవ కమిటీ సభ్యులు, సుధీర్ రెడ్డి, కృష్ణారెడ్డి, విష్ణు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జమ్మి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్

కామారెడ్డి, అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి):-

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన జమ్మి పూజ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, విజయదశమి పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతిసౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. జమ్మి పూజ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి పండుగలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సింహా సనేశ్వరి ఉత్సవ కమిటీ సభ్యులు, సుధీర్ రెడ్డి, కృష్ణారెడ్డి, విష్ణు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి దసరా శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్‌పర్సన్

కామారెడ్డి, అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి):-



విజయదశమి పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి మహమ్మద్ షబ్బీర్ అలీని కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విజయదశమి పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలను నింపాలని, రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్ , సుధీర్ రెడ్డి, శ్రావణ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెచ్చిపోతున్న మోటార్ వైర్ల దొంగలు

అర్ధరాత్రి పొలాల్లో చోరీ..
గొండ్రియాలలో రైతుల ఆవేదన

అనంతగిరి అక్టోబర్ 21 వుదయం

మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో మోటార్ వైర్ల దొంగలు రెచ్చిపోతున్నారు.గత కొన్ని నెలలుగా వ్యవసాయ భూముల్లోని మోటార్లకు అమర్చిన వైర్లను దొంగలు ఎత్తుకెళ్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామ శివారులోని వ్యవసాయ పొలాల్లో అర్ధరాత్రి సమయంలో దొంగలు చొరబడి మోటార్లకు అనుసంధానించిన కాపర్ వైర్లు,స్టార్టర్లు,కేబుల్ వైర్లను కట్ చేసి దొంగలిస్తున్నట్లు రైతులు వాపోతున్నారు.పంటలకు నీరు పెట్టేందుకు రైతులు లక్షల రూపాయలు వెచ్చించి మోటార్లు,వైర్లు ఏర్పాటు చేసుకుంటే దొంగల ముఠా వాటిని రాత్రికి రాత్రే ఎత్తుకెళ్తుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికే ప